RNI NO: APTEL/26/A7631

మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 01 | సంచిక :54 | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య | పేజీలు : 4 | వెల రూ. 2 | శుక్రవారం -30 - అక్టోబర్ - 2026

Published From : Chittoor circulated by YSR Kadapa I Anatapuram I Kurnool I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

రెబెల్స్ పై వెంటనే వేటు వేయండి

అభ్యర్థులను కాకుండా ఎన్డీఏను చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి

పొత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

ఎన్డీఏ రెబల్ అభ్యర్థులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశం



అమరావతి: పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాల్సిందేనని, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తాను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి ఎంతో శ్రమించి సీట్ల సర్దుబాటు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలకు దీనిపై సానుకూల సందేశం పంపామని, కాబట్టి ఓటర్లు అభ్యర్థులను కాకుండా ఎన్డీఏ కూటమిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముగ్గురు నేతలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలపైనే కాకుండా, వారికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న జిల్లాల బాధ్యతలను కూడా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులదేనని తేల్చిచెప్పారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తర్వాత పంచాయతీ, సొసైటీ ఎన్నికలు వస్తాయని, వాటికి ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఏవైనా వివాదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని, ఆ తర్వాత ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



ఏపీకి డబుల్ కష్టాలు.. సాధారణ స్థితి వచ్చేవరకు విశ్రమించొద్దు

సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- అర్నబ్ తుపాను అనంతర పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రేపటిలోగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశం
- పంట నష్టం మినహా ఇతర పరిహారాన్ని వేగవంతం చేయాలని సూచన
- నీట మునిగిన పంటలను కాపాడే మార్గాలపై అధ్యయనం చేయాలని పిలుపు
- పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితి వచ్చేవరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆదేశాలు

ఏపీలో స్థానిక ఎన్నికలు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం
- రెండు రోజుల పాటు కొనసాగనున్న ఓటింగ్ ప్రక్రియ
- ఎన్నికల సిబ్బంది, దూర ప్రాంతాల ఓటర్ల కోసం ప్రత్యేక సౌకర్యం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైంది.

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన.. వెనక్కి తగ్గేది లేదన్న ఖర్గే

- రామ్‌లీలా మైదానంలో భారీ కార్యక్రమం
- నిరసన వాయిదా ఉండదన్న మల్లికార్జున ఖర్గే
- ఎస్ఐఆర్‌లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాల ఆరోపణ
- పండుగల సీజన్ దృష్ట్యా వాయిదా కోరిన వ్యాపార సంఘాలు
- ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యమన్న రాహుల్ గాంధీ

రామ్‌లీలా మైదానానికి తరలిరండి..

విద్యార్థులకు రాహుల్ గాంధీ విజ్ఞప్తి

- ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఈ ఉద్యమం అని వెల్లడి
- ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాదని స్పష్టం
- భయపడకుండా విద్యార్థులు తరలిరావాలని ప్రత్యేక విజ్ఞప్తి
- పోలీసులకు, లాఠీలకు భయపడొద్దని యువతకు ధైర్యం చెప్పిన రాహుల్

మహారాష్ట్రలో బీజేపీకి షాక్.. సీఎం ఫడ్నవీస్ సొంత ప్రాంతంలో కాంగ్రెస్ విజయం!

- నాగ్‌పూర్ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ విజయం
- బీజేపీ అభ్యర్థిపై అభిజిత్ వంజారి 3,271 ఓట్ల ఆధిక్యంతో గెలుపు
- మహారాష్ట్రలో ఐదు స్థానాల్లో మహా వికాస్ అఘాడీకి మూడు సీట్లు

అర్నబ్ తుపాను అనంతర చర్యలు.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!

- అర్నబ్ తుపాను అనంతర చర్యలు.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!
- అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల వేగవంతం
- అంటువ్యాధుల నివారణకు పవన్ కల్యాణ్ ఆదేశాలు
- 9 జిల్లాల నుంచి 475 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు

అమరావతి: అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని, ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి ఆపద తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మిగతా 2 లో

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్.. తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్

అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని ప్రభుత్వంపై విమర్శ

కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై మిగతా 2 లో

కొండా సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- గతంలో కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న కొండా సురేఖ
- వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే సరిపోదన్న ప్రవీణ్ కుమార్
- టామ్‌కామ్ సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శ

ఢిల్లీలో ఆటంకాలు.. హైదరాబాద్‌లో పాదయాత్రలా?

ఎన్ని లక్షల మందికైనా ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ అందిస్తాం

- త్వరలో 15 వేల ఉద్యోగాల భర్తీ
- ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం
- దీపావళిలోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల తీపి కబురు
- 'పీఎస్ఆర్ యువ నేస్తం'పేరిట ఉచిత ఆన్‌లైన్ శిక్షణ ప్రారంభం
- నిరుద్యోగ యువతకు ఏడాది పాటు ఉచిత శిక్షణ

హైదరాబాద్: ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు గతంలో తమ పాలనలో అనుసరించిన విధానాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని పొంగులేటి అన్నారు. గతంలో నిరసనలు, ధర్నాలకు అవకాశం లేకుండా ఇందిరాపార్క్‌లో ధర్నా చౌక్‌ను మిగతా 2 లో

నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ మహా పాదయాత్ర

బీజేపీ మహా పాదయాత్ర ట్యాంక్‌బండ్‌పై కాదా? అమిత్ షా రాకతో మారుతున్న ప్లాన్!

- అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరు
- ట్యాంక్‌బండ్ మార్గంపై పునరాలోచన
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిశీలన
- పాదయాత్రతో పాటు భారీ సభకు యోచన

హైదరాబాద్: హైదరాబాద్‌లో నవంబర్ 2న నిర్వహించనున్న బీజేపీ మహా పాదయాత్రకు సంబంధించి పార్టీ కీలక మార్పుల దిశగా ఆలోచిస్తోంది. తొలుత ట్యాంక్‌బండ్ నుంచి పాదయాత్ర చేపట్టాలని భావించినప్పటికీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతుండటంతో రూట్‌ను మార్చే యోచనలో ఉన్నట్లు సమాచారం. భద్రతా ఏర్పాట్లు, పరిపాలనాపరమైన అంశాలతో పాటు భారీగా కార్యకర్తలు తరలివచ్చే అవకాశం

మహారాష్ట్రలో బీజేపీకి షాక్..
సీఎం ఫడ్నవీస్ సొంత ప్రాంతంలో కాంగ్రెస్ విజయం!

మహారాష్ట్ర: మహారాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాగ్‌పూర్ ఫలితం బీజేపీకి గట్టి ఎదురుదెబ్బగా మారింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సొంత ప్రాంతంలోనే కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడంతో రాజకీయంగా చర్చ మొదలైంది. ఫలితాలు పూర్తిగా వెలువడకముందే కాంగ్రెస్‌పై విమర్శలు చేసిన బీజేపీ నేతలకు ఈ గెలుపు సమాధానంగా మారింది. ప్రధాని మోదీ పోస్టును ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగారు. రాష్ట్రంలో ఐదు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ మూడు స్థానాలను గెలుచుకుంది. అధికార మహాయుతి కూటమి రెండు స్థానాలకే పరిమితమైంది. నాగ్‌పూర్ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిజిత్ వంజారి విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి సుధాకర్ కోహ్లేను 3,271 ఓట్ల తేడాతో ఓడించారు. ఓట్ల లెక్కింపు 40 గంటలకు పైగా సాగిన తర్వాత గురువారం ఫలితం వెలువడింది. బీజేపీకి సంప్రదాయంగా బలమైన స్థానంగా ఉన్న నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ గెలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఫడ్నవీస్‌తో పాటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రచారం చేసినా బీజేపీకి ఓటమి తప్పలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం సామాజిక మాధ్యమాల్లో వ్యంగ్యంగా స్పందించారు. నాలుగు రాష్ట్రాల్లో 28 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలిచిందో ఊహించాలంటూ ప్రశ్నించారు. అయితే నాగ్‌పూర్ ఫలితం కాంగ్రెస్‌కు ఊరటనిచ్చింది. మోదీ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించేందుకు కాంగ్రెస్‌కు అవకాశం లభించింది. ఫలితాలు పూర్తిగా రాకముందే కాంగ్రెస్ సున్నా సీట్లకే పరిమితమైందంటూ ఫడ్నవీస్ చేసిన పోస్టును ఆయన తొలగించారని మహారాష్ట్ర కాంగ్రెస్ విమర్శించింది. ఆయన పోస్టు స్క్రీన్‌షాట్‌ను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. తొందరపడి చేసిన వ్యాఖ్యలు చివరకు ఇబ్బందికరంగా మారాయని ఎద్దేవా చేసింది. 2029లో మహారాష్ట్ర ప్రజలు మరింత గట్టి రాజకీయ షాక్ ఇస్తారని హెచ్చరించింది. నాగ్‌పూర్‌లో ఫడ్నవీస్ స్వయంగా ప్రచారం చేసినా బీజేపీ ఓడిపోవడాన్ని ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ప్రస్తావించారు. బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించడం వల్లే ఈ ఫలితం వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అయితే ఈవీఎంలపై ప్రతిపక్షాలు గతంలో చేసిన ఆరోపణలను బీజేపీ, ఎన్నికల సంఘం ఖండించాయి. మరోవైపు, తన పార్టీ అభ్యర్థి ఓటమిపై ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ స్పందించారు. పార్టీ ప్రాధాన్యాలు, సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఎంపీటీసీ ఏకగ్రీవాల్లో కూటమి ప్రభంజనం..
పులివెందులలో క్లీన్‌స్వీప్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) ఎన్నికల్లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఏకగ్రీవాల్లో ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం రాత్రి ఏకగ్రీవమైన ఎంపీటీసీల వివరాలను వెల్లడించింది. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 1,985 స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎస్ఈసీ తెలిపింది. వీటిలో సింహభాగం కూటమి ఖాతాలోకే చేరాయి. మరో 58 ఎంపీటీసీ స్థానాలు కూడా కూటమి పరం కానున్నాయని అంచనా వేస్తున్నారు. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 20.78 శాతం, అంటే 2,043 స్థానాలు ఏకపక్షంగా ముగిశాయి. వీటిలో అధికార కూటమి ఏకంగా 1,934 స్థానాలను (94.66 శాతం) కైవసం చేసుకుంది. ఇందులో టీడీపీ 1,781, జనసేన 101, బీజేపీ 52 స్థానాలను దక్కించుకున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ కేవలం 93 స్థానాలకే పరిమితం కాగా, ఇతరులు 16 చోట్ల విజయం సాధించారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై కూటమి భారీ ఆధిక్యం సాధించింది. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోని 7 మండలాల్లోని 65 ఎంపీటీసీ స్థానాలకు గాను, 64 స్థానాలను కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. అలాగే, కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న 413 స్థానాలకు గాను కూటమి 338 స్థానాలు సాధించగా, వైసీపీ కేవలం 9 స్థానాలకే పరిమితమైంది. పల్నాడు జిల్లాలోనూ ఇదే హవా కొనసాగింది. అక్కడ 419 స్థానాలకు గాను 382 ఏకగ్రీవం కాగా, వాటిలో అత్యధికం కూటమికే దక్కాయి. ఈ ఏకగ్రీవ ఫలితాలతో రాష్ట్రంలోని 659 మండల పరిషత్‌లలో సుమారు 130 పరిషత్‌లు పోలింగ్ జరగకుండానే కూటమి ఖాతాలో చేరనున్నాయి. కాగా, కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో టీడీపీ, వైసీపీ మధ్య కుదిరిన అవగాహన మేరకు కొన్ని స్థానాలను పంచుకున్నట్లు సమాచారం.

ఏపీలో పెట్టుబడులకు చైనా సంస్థ ఆసక్తి..
వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్

అమరావతి: చైనాకు చెందిన ఒక ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో తన తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరచడంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ఈ విషయం తన దృష్టికి రాగానే అధికారులను అప్రమత్తం చేశారు. చైనా సోర్సింగ్, లాజిస్టిక్స్ రంగ నిపుణుడు ప్రావిన్ గణేశన్ బుధవారం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దక్షిణ భారతదేశంలో అసెంబ్లీ, ప్రొడక్షన్ లైన్ ఏర్పాటు కోసం షెన్‌జెన్‌కు చెందిన ఒక ఎలక్ట్రానిక్స్ సంస్థ తనను సంప్రదించిందని ఆయన పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో, అనుమతులను వేగంగా మంజూరు చేయడంలో, సులభతర వాణిజ్యంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని తాను ఆ సంస్థకు సూచించినట్లు వివరించారు. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ, #ChooseAP, #ChooseSpeedChooseAP అనే హ్యాష్‌ట్యాగ్‌లను ఆయన జత చేశారు. సదరు పోస్ట్‌పై లోకేశ్ తక్షణమే స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై మీరు ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు" అని బదులిస్తూ.. రాష్ట్రంలో పెట్టుబడులకు సింగిల్ విండో విధానం ద్వారా సేవలందించే ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఏపీ - ఈడీబీ) అధికారులను వెంటనే రంగంలోకి దించారు. సదరు కంపెనీ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు.

ఢిల్లీలో ఆటంకాలు.. హైదరాబాద్‌లో పాదయాత్రలా?

హైదరాబాద్: ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు గతంలో తమ పాలనలో అనుసరించిన విధానాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని పొంగులేటి అన్నారు. గతంలో నిరసనలు, ధర్నాలకు అవకాశం లేకుండా ఇందిరాపార్క్‌లో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన వారే ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్నాచౌక్‌ను పునరుద్ధరించి, ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. నవంబర్ 2న హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాదయాత్రపై స్పందిస్తూ.. ఢిల్లీలో నిరసనలకు ఆటంకాలు కల్పిస్తూ, తెలంగాణలో పాదయాత్రలు చేపట్టాలని బీజేపీ నాయకులు భావించడం ఏమిటని ప్రశ్నించారు. 'సర్'పై సమగ్ర పునఃపరిశీలన జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నవంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి పిలుపునిచ్చాయని, దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రైలు బోగీలు కేటాయించాలని కోరినా కేంద్రం అనుమతులు ఇవ్వడం లేదని విమర్శించారు. రైల్వే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ సొత్తు కాదని, భారత ప్రజల ఆస్తి అని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మరో 15 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు నోటిఫికేషన్లు వెలువడనున్నాయని తెలిపారు. ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. లక్షలాది నిరుద్యోగులకు ఉచితంగా ఆన్‌లైన్ శిక్షణను ఇప్పించడానికి 'పీఎస్ఆర్ యువ నేస్తం'కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన జన్మ దినం సందర్భంగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 'పీఎస్ఆర్ యువ నేస్తం'పేరిట అమలు చేస్తున్న ఆన్‌లైన్ శిక్షణను పొంగులేటి సచివాలయంలో ప్రారంభించి మాట్లాడారు. 'పీఎస్ఆర్ యువ నేస్తం'ద్వారా ఎన్ని లక్షల మందికైనా ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ అందిస్తామని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు, శిక్షణ ఖర్చులు, దూరప్రాంతాల సమస్యలు యువత లక్ష్య సాధనకు అడ్డంకులు కాకూడదనే ఉద్దేశంతోనే ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతిష్టాత్మక ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ సహకారంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఏడాది పాటు ఈ ఉచిత శిక్షణ ఉంటుందని చెప్పారు. 2014లో తాను ఎంపీగా ఎన్నికైన తర్వాత 2016లో ఖమ్మం ప్రాంతంలో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని, 462 మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించారని గుర్తు చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సందర్భంలో పాత్రికేయుల ఇళ్ల స్థలాల అంశం చర్చకు వచ్చిందని పొంగులేటి తెలిపారు. వచ్చే దీపావళిలోగా ఈ సమస్యను పరిష్కరించేందుకు సీఎం అంగీకరించారని చెప్పారు. దీనిపై జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పుట్టినరోజున తమకు శుభవార్త వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, శిక్షణా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీకి డబుల్ కష్టాలు.. సాధారణ స్థితి వచ్చేవరకు విశ్రమించొద్దు

అమరావతి: అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యలను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈరోజు ఉదయం జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకు అధికార యంత్రాంగం విశ్రమించవద్దని ఆయన మరోసారి స్పష్టం చేశారు. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను ఇవాళ అందిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "తుపాను సమయంలో అధికార యంత్రాంగం అద్భుతంగా పనిచేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించగలిగాం. ఇప్పుడు పునరుద్ధరణ పనులపై దృష్టి సారించాలి. రేపటిలోగా తుపాను ప్రభావిత ప్రాంతాలన్నింటిలో విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి. ఎక్కడైనా రోడ్లపై చెట్లు, చెత్తాచెదారం ఉంటే తక్షణమే తొలగించాలి" అని ఆదేశించారు. నష్టపరిహారం చెల్లింపునకు సంబంధించి ఇప్పటికే జీవో జారీ చేశామని, పంట నష్టం మినహా మిగిలిన బాధితులందరికీ పరిహారం అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రం ప్రస్తుతం రెండు రకాల విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి విశ్లేషించారు. "ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు వేసుకోలేని దుస్థితి ఉంది. మరోవైపు, కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో అర్నబ్ తుపాను కారణంగా వేసిన పంటలు, ఉద్యాన తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ రెండింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను ఆదుకోవాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రైతులను ఆదుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు నొక్కి చెప్పారు. "నీట మునిగిన పంటలను ఏ మేరకు కాపాడగలమో చూడాలి. దీనిపై వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులతో కలిసి అధ్యయనం చేయాలి. పంట మట్టిపాలు కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలి. పడిపోయిన కొబ్బరి చెట్లు సహా ఇతర ఉద్యాన పంటల మొక్కలను తిరిగి నాటే అవకాశాలు ఉన్నాయేమో పరిశీలించాలి" అని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రైతులకు వాటిల్లిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వివిధ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని, పంట నష్టం అంచనాలను వేగంగా పూర్తి చేసేందుకు టెక్నాలజీని వినియోగించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం ద్వారా వారి సహకారం పొందాలని ఆయన పేర్కొన్నారు.

'ఎప్పుడూ చూడని దారుణాలు బాబు ప్రభుత్వంలోనే చూస్తున్నాం'

తాడేపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో కూటమి ప్రభుత్వం సృష్టించిన అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. నామినేషన్ కేంద్రాలను ఆక్రమించడం తొలిసారిగా చూస్తున్నామని, నామినేషన్ల సమయంలోనే అనేక దారుణాలు జరిగాయని ఆయన ధ్వజమెత్తారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పార్టీ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు వైఎస్ జగన్ గుర్తు చేశారు. గురువారం, అక్టోబర్ 29వ తేదీ) తాడేపల్లిలో స్థానిక సంస్థల ఎన్నికల అంశానికి సంబంధించి పార్టీ జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు వైఎస్ జగన్. దీనిలో భాగంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారాయన.

నామినేషన్లలోనే రిగ్గింగ్ చేశారు..

'నామినేషన్ల పరంగా జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకోవాలి. దీనికోసం పార్టీపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పుడూ చూడని దారుణాలు చంద్రబాబు ప్రభుత్వంలో చూస్తున్నాం. నామినేషన్ల సమయంలోనే ఇన్ని దారుణాలు జరిగాయి. నామినేషన్ కేంద్రాలను ఆక్రమించడం తొలిసారిగా చూస్తున్నాం. నామినేషన్లలోనే రిగ్గింగ్ చేయడం చూశాం. అభ్యర్థులపై దాడులు చేశారు. పోలీసుల అండదండలతో ఈ దాడులు జరిగాయి. రిటర్నింగ్ ఆఫీసర్లు చంద్రబాబే ఏజెంట్లుగా పనిచేశారు. నామినేషన్ పత్రాల్లోని సర్టిఫికెట్లనే ఆర్వోలే చింపేయడం, తొలగించారు. ఫోర్జరీ సంతకాలు చేసి నామినేషన్ పత్రాలను విత్‌డ్రా చేయించారు. బి-ఫారాలను ఆర్వోలే మాయం చేశారు. బహుశా ఇలాంటివి ఎప్పుడూ మనం చూసి ఉండం.

మాఫియా ముఠా మాదిరిగా చంద్రబాబు ప్రభుత్వం..

ఇన్ని దారుణాలు చేసి ఏకగ్రీవాల పేరుతో గెలిచామని చెప్పకోవడం వీరికే చెల్లింది. ఓసీలకు బీసీ సర్టిఫికెట్లు ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం ఒక మాఫియా ముఠా మాదిరిగా పనిచేస్తోంది. నామినేషన్లు వేయడం, ఓటు వేయడం ప్రజాస్వామ్యంలో కీలక హక్కులు. దశాబ్దాల తరబడి హక్కులు అనుభవిస్తున్న భూములను లాగేసుకుంటున్నారు. ఇక ఈ మాఫియా కొనసాగితే.. రేపు ప్రజల ఆస్తులను కూడా లాక్కుంటారు. ఆస్తి పత్రాలు చింపేసి, ఆ ఆస్తులు తమవే అనేపరిస్థితులు వస్తాయి.

చంద్రబాబు పోలీసులను అడ్డగోలుగా వాడుకుంటున్నారు. పోలీసులు, ఆర్వోలు చంద్రబాబు కనుసైగల్లో పనిచేస్తున్నారు. నవంబర్ 1 న, నవంబర్ 5న జరిగే ఎన్నికల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. ఏజెంట్లు అనుసరించాల్సిన విధానంపై ఓరియెంటేషన్ ఇవ్వాలి. వాళ్లు సమర్థవంతంగా తమ విధులను, బాధ్యతను నిర్వర్తించేలా వారిని సన్నద్ధంచేయాలి.

ఆధారాల సేకరణ చాలా ముఖ్యం..

తప్పులు జరిగితే వాటి ఆధారాల సేకరణ కూడా చాలా ముఖ్యం. నామినేషన్ల సమయంలోనే చంద్రబాబు దారుణాలు చేసిన నేపథ్యంలో రేపు పోలింగ్ సమయంలో రిగ్గింగ్‌కు కూడా వెనకడుగు వేయడు. స్ట్రాంగ్ రూంల్లో బ్యాలెట్ బాక్సులను మార్చడానికి, కౌంటింగ్ సెంటర్లను ఆక్రమించడానికి చంద్రబాబు వెనకడుగు వేయడు. వీటిపై సాక్ష్యాలు, ఆధారాల సేకరణ చాలా ముఖ్యం. వీడియో ఆధారాలు చాలా ముఖ్యం. సీసీ కెమెరాలు పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కాని, సీసీ కెమెరాలు పెట్టకుండా ఎస్ఈసీ చంద్రబాబుతో కాంప్రమైజ్ అయ్యింది. సాధ్యమైనంతవరకూ చంద్రబాబు చేసే ప్రతి తప్పుపైనా ఆధారాలు సేకరించాలి. వీడియో ఆధారాలు కూడా చాలా ముఖ్యం.

పోలింగ్ కేంద్రాల దగ్గర అప్రమత్తంగా ఉండండి

మన ఓటర్లను పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకు రండి. మన పార్టీ కమిటీలన్నీ క్రియాశీలకంగా పనిచేయాలి. జిల్లా అధ్యక్షులు ప్రతిరోజూ రెండుసార్లు అసెంబ్లీ కో-ఆర్డినేటర్లతో రివ్యూ చేయాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి రండి. లీగల్ సెల్ ద్వారా అన్నిరకాల చర్యలు తీసుకోండి. పార్టీ జిల్లా అధ్యక్షులు పూర్తి పర్యవేక్షణ చేయాలి. నామినేషన్ల విషయంలోనే ఇన్ని దారుణాలు చేసినవారు రేపు అన్నిరకాల దారుణాలకూ దిగుతారు. ఆ దారుణాల కొనసాగింపు ఈ ఎన్నికల్లో ఉంటుంది. సీసీ కెమెరాలు పోలింగ్ కేంద్ర పెట్టేలా చూడండి. వీలైతే ప్రైవేటుగా పెట్టేలా తగిన చర్యలు తీసుకోండి. అసెంబ్లీ కో-ఆర్డినేటర్ వీటిని ఎదుర్కోవడానికి అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలి. జిల్లా అధ్యక్షులు దళపతులు, ఎన్నికలను దగ్గరుండి నడిపించండి. రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్లమెంటు, అసెంబ్లీ అబ్జర్వులు జిల్లా అధ్యక్షులతో కలిసి పనిచేయాలి.

ఇకపై మరింత జాగ్రత్తలు తీసుకోవడం అవసరం

మనం చంద్రబాబు నాయుడు లాంటి రాక్షసుడితో యుద్ధం చేస్తున్నాం. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగే అవకాశాల్లేవని ఇదివరకు జరిగిన ఘటనలే నిరూపిస్తున్నాయి. అందుకనే ఇకపై మరింత జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. నామినేషన్ల ఘట్టంలో జరిగిన ఘటనలకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలు కూడా సేకరించడం విస్మరించవద్దు. వీటిపై తప్పకుండా న్యాయపోరాటం చేయాలి. వీటి ఆధారంగానే భవిష్యత్తులో లోతైన విచారణ జరగుతుంది. తప్పులు చేసిన వాళ్లు తప్పనిసరిగా బోనులో నిలబడాలి. శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వడ్డీతో సహా వారికి చెల్లింపులు చేయాలి' అని స్పష్టం చేశారు.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..
తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. మున్ముందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు. కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

కొండా సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల విషయంలో మాజీ మంత్రి కొండా సురేఖ షరతులు లేకుండా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సురేఖ తన వ్యాఖ్యలను కేవలం వెనక్కి తీసుకుంటే సరిపోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌పై తన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవి కావని, వాటిని వెనక్కి తీసుకుంటున్నానని కొండా సురేఖ తాజాగా చేసిన ప్రకటనపై ప్రవీణ్ కుమార్ స్పందించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అలాంటి వ్యాఖ్యలు చేయడం నేరమని, ఆమె మాటలు తెలంగాణ మహిళల, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశాయని ఆరోపించారు. కేటీఆర్ పెద్ద మనసుతో కోర్టుకు వెళ్లారని, వాస్తవానికి ఆమెపై క్రిమినల్ కేసు పెట్టాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లకు కూడా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఇదే సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామిపై ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) సంస్థను మంత్రి వివేక్ దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. జర్మనీలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి, ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 4.10 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. ఉచితంగా ఇవ్వాల్సిన అవకాశాలకు డబ్బులు వసూలు చేయడమే కాకుండా, టామ్‌కామ్ పేరుతో కాకుండా 'ఫెయిర్ స్ట్రీట్' అనే ప్రైవేట్ సంస్థ పేరుతో ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. 200 మంది నుంచి డబ్బులు వసూలు చేసి, 10 మందిని కూడా జర్మనీకి పంపలేదని అన్నారు. మెకాట్రానిక్స్ ఉద్యోగం అని చెప్పి పంపిన ఓ యువకుడికి అక్కడ కత్తి ఇచ్చి బీఫ్, మటన్ కోయమన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ తన కుమారుడు గడ్డం వంశీకృష్ణను ఇలాగే పంపిస్తారా? అని ప్రశ్నించారు.

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..
వెనక్కి తగ్గేది లేదన్న ఖర్గే

ఢిల్లీ: ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓట్ల చోరీ, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతు

లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై సమీక్ష సమావేశం

న్యాయ సేవల పనితీరుపై సమీక్ష.. కేసుల పరిష్కారంపై చర్చ



కడప, అక్టోబర్ 29, (మహి న్యూస్): కడప జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్‌లో గురువారం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రామగోపాల్ సూచనలతో సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, న్యాయ సహాయం, చట్టపరమైన సలహాలు అందించడం, జైళ్లను సందర్శించడం, కేసుల వివరాలను పరిశీలించడం, కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సమీక్షించారు. న్యాయ సహాయం అవసరమైన వారికి చట్టపరమైన సేవలు అందించడంలో కౌన్సిల్ సభ్యుల బాధ్యతలను వివరించారు. ఈ సమావేశంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఎం. చంద్రకాంతమ్మ, ఎం. శాంత, ఎం. వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు పి. మనోహర్, ఎం. సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఎస్. రవితేజ, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు సబ్ జైలులో ఖైదీల హక్కులపై సమీక్ష

ఖైదీలు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కడప జిల్లా/ప్రొద్దుటూరు, అక్టోబర్ 29, (మహి న్యూస్): ప్రొద్దుటూరు సబ్ జైలు, న్యాయ సహాయ కేంద్రాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ గురువారం సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రామగోపాల్ సూచనలతో ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ జైలులోని రిజిస్టర్లను పరిశీలించి, ఖైదీలతో మాట్లాడారు. వారి కేసుల వివరాలు, ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో ఖైదీలకు కల్పించాల్సిన హక్కులు, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ గురించి వివరించారు. న్యాయ సహాయం అవసరమైన ఖైదీలు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచించారు. న్యాయ సహాయ కేంద్రాల ప్రాధాన్యతను వివరిస్తూ, ఖైదీల సమస్యల పరిష్కారానికి తగిన సలహాలు, సూచనలు అందించారు. అలాగే, న్యాయ సేవలకు సంబంధించిన సమాచారం, సహాయం కోసం 15100 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌పై అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రొద్దుటూరు మండల న్యాయ సేవా సమితిని లేదా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాదులు, న్యాయ సేవా వాలంటీర్లు, ఖైదీలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

ఖైదీలు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కడప జిల్లా/జమ్మలమడుగు, అక్టోబర్ 29, (మహి న్యూస్): జమ్మలమడుగు సబ్ జైలు, న్యాయ సహాయ కేంద్రాలను కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ గురువారం సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రామగోపాల్ సూచనలతో ఈ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ జైలులోని రిజిస్టర్లను పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి వారి కేసుల వివరాలు, ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం, న్యాయ సేవా రక్షణ న్యాయవాదుల వ్యవస్థ గురించి వివరించారు. న్యాయ సహాయం అవసరమైన ఖైదీలు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచించారు. న్యాయ సహాయ కేంద్రాల ప్రాధాన్యతను వివరిస్తూ, ఖైదీలకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. అలాగే, న్యాయ సేవలకు సంబంధించిన సమాచారం, సహాయం కోసం 15100 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌పై అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే జమ్మలమడుగు మండల న్యాయ సేవా సమితిని లేదా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాదులు, న్యాయ సేవా వాలంటీర్లు, ఖైదీలు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో టీడీపీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

22, 23 వార్డుల్లో విస్తృతంగా పర్యటించిన కూటమి నాయకులు

కడప జిల్లా/జమ్మలమడుగు, అక్టోబర్ 29(మహి న్యూస్): జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చదిపిరాళ్ల జ్యోతి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, భూపేష్ రెడ్డి సోదరి ప్రశాంతి, గోన రాజసింహారెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలను కలిసి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, 22, 23 వార్డుల అభ్యర్థులు లక్ష్మీదేవి, షబ్బీర్, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తూముకుంట- వెలిగళ్ళులో సుగవాసి -మండిపల్లి ఎన్నికల ప్రచార హోరు

అడుగడుగునా ఆత్మీయ స్వాగతాలు

గాలివీడు: అక్టోబరు 29 (మహి న్యూస్): తూముకుంట, వెలిగల్లు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. గాలివీడు జడ్పీటీసీ అభ్యర్థి, రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు, టీడీపీ నియోజకవర్గ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొండ్రాయుడు కుటుంబానికి ప్రజలతో ఉన్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలతో మమేకమయ్యారు.

అడుగడుగునా ఆత్మీయ స్వాగతాలు

